TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 282 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.08.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## రూ.85 వేల కోట్ల విలువైన భూములు కాపాడాం : హైడ్రా కమిషనర్ రంగనాథ్



అమృత్ తెలంగాణ: హైదరాబాద్ నగరంలో కబ్జాల నుంచి సుమారు రూ.85 వేల కోట్ల విలువైన భూములను కాపాడామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. ప్రస్తుతం హైడ్రా పరిధిలో రూ.10 లక్షల కోట్ల విలువ చేసే భూములు కబ్జాకు గురైనట్లు తమకు సమాచారం ఉందని ఆయన తెలిపారు. ఆయన ఈరోజు మిర్యాలగూడలో పర్యటించి, వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైడ్రాను తెలంగాణవ్యాప్తంగా విస్తరిస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. హైదరాబాద్‌లో హైడ్రా కార్యకలాపాలకు ప్రజలంతా ఆకర్షితులయ్యారని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా కావాలని ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. కబ్జాలపై హైడ్రాకు వేలాదిగా ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన తెలిపారు. ఆయా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా తాము చర్యలు చేపడుతున్నామని అన్నారు. అందుకే నాలుగు వారాల పాటు ప్రజావాణిని నిలిపివేసినట్లు తెలిపారు. ఇప్పుడున్న దరఖాస్తుల పరిష్కారం కోసమే ప్రజావాణిని రద్దు చేశామని స్పష్టం చేశారు. హైడ్రాకు వ్యతిరేకంగా కొంతమంది కోర్టులను ఆశ్రయిస్తున్నట్లు చెప్పారు.

## రేషన్‌షాపుల ద్వారా జొన్న మక్కల పంపిణీ

**తక్కువ ధరకు లబ్దిదారులకు పంపిణీ చేయాలని ప్రభుత్వ ఆలోచన**

**పేదలకు పౌష్టికాహారం.. మధ్యవర్తుల దందాకు చెక్ : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



అమృత్ తెలంగాణ: రైతుల నుంచి మక్కజొన్న, జొన్న పంటను సేకరించి, రేషన్ షాపుల ద్వారా పేదలకు పంపిణీ చేసే ఆలోచన చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. తద్వారా ఆ పంటలు పండిస్తున్న రైతులకు భరోసా కల్పిస్తామన్నారు. సేకరించిన ధాన్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు రేషన్ దుకాణాల ద్వారా నేరుగా పేద ప్రజల చెంతకు చేర్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకు న్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ఈ పంటలను బహిరంగ మార్కెట్‌లో వేలం వేసి మధ్యవర్తులకు లాభం చేకూర్చకుండా, సివిల్ సప్లై శాఖ ద్వారా రేషన్ షాపుల లో పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని పేర్కొన్నారు. పంట పండించిన రైతు నష్టపోకూడదనే ఉద్దేశంతో మొక్కజొన్న, జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేశారు. మధ్యవర్తుల దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ, సేకరించిన ధాన్యాన్ని ప్యాకింగ్ చేయించి నేరుగా ప్రజలకు తక్కువ ధరకు పంపిణీ చేస్తామని తెలిపారు. 'ధాన్యం కేవలం మార్కెట్ సరుకుగా మిగిలిపోకూడదు. అది పేదవాడి ఆకలి తీర్చి, పౌష్టికాహారంగా మారాలి' అని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం వల్ల కేవలం సామాన్యులకే కాకుండా సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే వేలాది మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించేలా మొక్కజొన్న, జొన్నల సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సంక్షోభంలో ఉన్న పౌల్ట్రీ రంగాన్ని ఆదుకునేందుకు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు పౌల్ట్రీ రైతులకు అవసరమైన మేరకు కూడా సరఫరా చేయాలని ఆదేశించారు.

## కేటీఆర్ 420..పాస్‌పోర్టు నుంచి భూముల కుంభకోణాల వరకు ఆ కుటుంబం పేరు..

**సీపీఐ(ఎం)తో జాతీయస్థాయిలో దోస్తీ..కేరళలో కుస్తీ**

**రాజకీయ పరిస్థితుల నేపథ్యంలోనే తమిళనాడులో విజరుకి మద్దతు : టీపీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్ గౌడ్**

**18 కార్పొరేషన్ చైర్మెన్ల, 11 కార్పొరేషన్ల వైస్ చైర్మెన్ల లిస్టు విడుదల**




అమృత్ తెలంగాణ: కేటీఆర్ ఓ 420 అనీ, ఆయనది దొంగల బ్యాచ్ అని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్రస్థాయి లో విమర్శించారు. తమిళనాడులో డీఎంకే తో ఎన్నికలకు వెళ్లినా ఆ రాష్ట్ర పరిస్థితుల నేపథ్యం లోనే టీవీకేకు మద్దతు ఇస్తామని ప్రకటిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయిలో సీపీఐ(ఎం)తో దోస్తీ కొనసాగుతుందనీ, కేరళం రాష్ట్ర స్థాయిలో ఆ పార్టీతో కుస్తీ ఉంటుందని చెప్పారు. బుధవారం గాంధీ భవన్‌లో 18 మంది కార్పొరేషన్ చైర్మెన్ల, 11 కార్పొరేషన్ల వైస్ చైర్మెన్ల నియామకానికి సంబంధించిన లిస్టును విడుదల చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పాస్ పోర్ట్ కుంభ కోణం మొదలై భూముల కుంభకోణం వరకు కేటీఆర్ కుటుంబమే ఉందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో దొంగచాటుగా వచ్చి పార్టీలో చేరి కేకే మహేందర్ రెడ్డి గొంతు కోసింది వాస్తవం కాదా కేటీఆర్? అని ప్రశ్నించారు. యువత ను మద్యానికి అలవాటు చేసి రాష్ట్ర భవిష్యత్ ను బీఆర్ఎస్ నాశనం చేసిందని విమర్శించారు. ఏం చేసారని ఒకే కుటుంబంలో అంత మందికి పదవులు ఇచ్చారని ప్రశ్నించారు. దళితున్ని సీఎం చేయకుంటే తలనరుక్కు ంటామన్న కేసీఆర్‌కు ఇప్పుడు తల ఉందా? లేదా అని ప్రశ్నించారు. మాదకద్రవ్యాల ప్రభావం తో కేటీఆర్ ఇలా మాట్లాడుతున్నారనే అనుమానం ఉందని ఆరోపించారు. కేంద్ర మంత్రి బండిసంజరు పిట్టల దొరలా మారాడని విమర్శించారు. కాళేశ్వరంపై సీబీఐకి కేసు అప్పగిస్తే పొడి చేస్తామన్నారు ఏమైంది బండి? అని నిలదీశారు. జాతీయ స్థాయి రాజకీయాలు వేరు.. రాష్ట్ర స్థాయిలో రాజకీయాలు వేరు అని తెలిపారు.

## ఐపీఎస్ అధికారికి షాక్ : బస్టాండ్‌లో పోకిరీల వెకిలిచేష్టలు

**మఫ్టీలో మల్కాజిగిరి పోలీస్ కమిషనర్**

**కదలనివ్వకుండా చుట్టుముట్టిన ఆకతాయిలు**

**వస్తావా.. నీ రేటు ఎంత..? అంటూ అసభ్యకరంగా ప్రవర్తన**

**40 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**విచారణ అనంతరం కౌన్సెలింగ్**

**నగరవాసుల నుంచి సీపీకి వెల్లువెత్తుతున్న అభినందనలు**

అమృత్ తెలంగాణ: హైదరాబాద్ నగరంలో ఆకతాయిలు మఫ్టీలో ఉన్న ఐపీఎస్ అధికారికే షాక్ ఇచ్చారు. బస్టాండ్‌లో నిల్చున్న ఆ అధికారిని ముందుకు కదలనివ్వకంండా చుట్టుముట్టారు.. వస్తావా..? నీ రేటు ఎంత..? అంటూ అసభ్యకరరీతిలో మాట్లాడుతూ పోకిరీలు రెచ్చిపోయా రు. చివరికి సుమారు 40 మంది పోకిరీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారించిన అనంతరం వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఐపీఎస్ అధికారి సుమతి కమిషనరేట్ పరిధిలో గ్రౌండ్ లెవెల్ పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం అర్ధరాత్రి 12గంటల సమయంలో ఎలాంటి సెక్యూరిటీ లేకుండా మఫ్టీలో సాధారణ మహిళలా దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్‌లో నిల్చున్నారు. ఆమె ఎవరో తెలియని కొందరు పోకిరీలు చుట్టుముట్టారు. వస్తావా నీ రేటు ఎంత..? అంటూ ఆకతాయిలు వెకిలి ప్రశ్నలతో రెచ్చిపోయారు. దాదాపు 40 మంది ఆమె వెంటపడ్డారు. ఆ సమయంలో ఎలాంటి పెట్రోలింగ్ వాహనంగానీ, గస్తీ పోలీసులుగానీ అక్కడికి రాకపోవడంతో వారు మరింత రెచ్చిపోయారు. వారిలో ఎక్కు వగా విద్యార్థులు, ఉద్యోగులు ఉండటం గమనార్హం. కొంతమంది గంజాయి, మద్యం సేవించిన వారున్నారు. అర్ధరాత్రి 12గంటల నుంచి తెల్లవారుజామున 3గంటల వరకం పోకిరీలు హంగామా సృష్టించారు. మహిళలు ఒంటరిగా ఉంటే ఎటువంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నారో స్వయంగా తెలుసుకోవడానికే పోలీస్ కమిషనర్ ఈ సాహసం చేశారు. ఉదయం మూడున్నర గంటల తర్వాత అక్కడికొచ్చిన ఒక బీట్ క్షంస్టేబుల్ కమిషనర్‌ను గుర్తించారు. ఆ తర్వాత ఎస్ఐ వచ్చి సెల్యూట్ చేయడంతో ఆమె మల్కాజిగిరి సీపీగా బయటపడింది.

## ఎమ్మెల్యే వాహనంపై దాడి : ఖండించిన కేటీఆర్, హరీశ్ రావు




అమృత్ తెలంగాణ: కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై బండి సంజయ్ అనుచరుల దాడిని కేటీఆర్, హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కేటీఆర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఈ దాడి జరగడం దురదృష్టకరమన్నారు.

దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి వస్తారని హెచ్చరించారు.

## తమిళనాడులో ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపు



అమృత్ తెలంగాణ: తమిళనాడు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో అతి పెద్ద పార్టీగా అవతరించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించడంలో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళనకు పిలుపునిచ్చింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, గవర్నర్ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని నిరసిస్తూ రేపు (మే 8వ తేదీన) చెన్నైలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించింది. తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీఎన్‌పీసీసీ) అధ్యక్షుడు కె. సెల్వపెరుంతగై నాయకత్వంలో ఈ నిరసన కార్యక్రమం జరగనుంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు చెన్నైలోని అన్నాసాలై, తారాపూర్ టవర్ సమీపంలో ఈ ధర్నా చేపట్టనున్నట్లు పార్టీ మీడియా విభాగం ఇన్‌చార్జి ఎ. గోపన్న ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం చేతిలో గవర్నర్ కీలుబొమ్మగా మారి, ప్రజా తీర్పును అగౌరవపరుస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రులు, ఏఐసీసీ కార్యదర్శులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు పార్టీకి చెందిన అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.

## విజయ్ ప్రభుత్వ ఏర్పాటుపై గవర్నర్ బ్రేక్..!



అమృత్ తెలంగాణ: తమిళనాడు రాజకీయాలు తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. ఎన్నికల్లో అద్భుత విజయం సాధించిన నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలంపై సస్పెన్స్ కొనసాగుతోంది. మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని విజయ్ చేస్తున్న వాదనతో గవర్నర్ ఆర్వీ అర్లేకర్ ఇంకా సంతృప్తి చెందలేదు. దీంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్టంభన నెలకొంది. గురువారం ఉదయం రాజ్‌భవన్‌కు విజయ్‌ను పిలిపించిన గవర్నర్ అర్లేకర్, ఆయన ముందు పలు కీలక ప్రశ్నలు ఉంచారు. అసెంబ్లీలో మెజారిటీకి 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం కాగా, కేవలం 108 మంది సభ్యులున్న టీవీకే ఎలా ప్రభుత్వాన్ని నడుపుతుందని గవర్నర్ ప్రశ్నించినట్లు సమాచారం. ఏయే పార్టీలు మీకు మద్దతు ఇస్తున్నాయో స్పష్టం చేయాలని కోరారు. బుధవారం కూడా విజయ్‌తో భేటీ అయిన గవర్నర్, ఆయన ప్రతిపాదనను తిరస్కరించిన విషయం తెలిసిందే.

## తమిళనాడులో రాజకీయ ఉత్కంఠ..మరోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్



అమృత్ తెలంగాణ: మరోసారి తమిళనాడు గవర్నర్‌ను రాజేందర్ విశ్వనాథ్ అర్లేకర్‌ను టీవీకే అధినేత విజయ్ కలిశారు. 11 గంటలకు లోక్ భవన్ కార్యాలయానికి వెళ్లారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం అవకాశం ఇవ్వాలని గవర్నర్‌ను కోరారు. అయితే బుధవారం కూడా స్వయంగా విజయ్ ఆ రాష్ట్ర గవర్నర్‌ను కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తగిన బలముందని వినతి పత్రం కూడా అందజేశారు. కానీ గంటల వ్యవధిలోనే గవర్నర్‌కు షాక్ ఇచ్చారు. ప్రభుత్వ ఏర్పాటు కావాల్సిన 118 ఎమ్మెల్యేల సంఖ్యను తెలియజేయాలని సూచించారు. తాజాగా ఈరోజు మరోసారి అర్లేకర్‌ను టీవీకే అధినేత విజయ్ కలిశారు. తాజా కలయితో గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోనున్నారని ఉత్కంఠ నెలకొంది. అదే విధంగా బుదవారం విజయ్‌కు భద్రతను పెంచిన ఆ రాష్ట్ర పోలీస్ శాఖ ఒక్కసారిగా ఉపసంహరించుకుంది. ప్రస్తుతానికి ఆయనకు నామమాత్రమైన బందోబస్తును కల్పించారు. మరోవైపు తన పార్టీ ఎమ్మెల్యేలను స్థానికంగా ఉన్నా మల్లాపూరంలో ఓ రిసార్ట్‌కు తరలించారు విజయ్. తన ప్రయివేటు భద్రత సిబ్బందితో టీవీకే ఎమ్మెల్యేలకు రిసార్ట్ వద్ద రక్షణగా పెట్టారు. 234 అసెంబ్లీ స్థానాలకు టీవీకే 107 సీట్లను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. మ్యాజిగ్ ఫిగర్ నెంబర్ 118కి అతి చేరువలో నిలిచిపోయింది. అయితే టీవీకే అభ్యర్థన మేరకు ఐదుగురు ఎమ్మెల్యేలున్నా కాంగ్రెస్ విజయ్‌కు మద్దతు తెలిపింది. టీవీకే బలం 112కు చెరింరి. అయినా కానీ ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజార్టీ(118) రాకపోవడంతో తమిళనాడులో నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈక్రమంలోనే డీఎంకే- అన్నాడీఎంకే కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఊహాగానాలు తెరమీదకు వచ్చాయి. అయితే డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ విజయ్ ప్రభుత్వ ఏర్పాటును అడ్డుకోబోమని స్పష్టం చేశారు.

# ఆధునిక సాగుతోనే రైతుకు మేలు : జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ సాంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి, మారుతున్న కాలానికి అనుగుణంగా వినూత్న వ్యవసాయ పద్ధతులు, ఆధునిక సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల సందర్భంగా గురువారం బోథ్ మండల కేంద్రం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని రాష్ట్ర గీతంతో ప్రారంభించి, ప్రభుత్వం రైతులకు విద్యుత్ శాఖ అందిస్తున్న సేవలకు సంబంధించిన వివరాలను వీడియో ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక సాగుతోనే రైతుకు మేలు జరుగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, యంత్రీకరణ, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వ్యవసాయంలో ఎదురవుతున్న కూలీల కొరతను అధిగమించడానికి యంత్రీకరణే సరైన మార్గమని తెలిపారు. ముఖ్యంగా డ్రోన్ టెక్నాలజీ ద్వారా పురుగుమందుల పిచికారీ చేయడం వల్ల పెట్టుబడి ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని వివరించారు. నిరుద్యోగ యువత గ్రూపులుగా ఏర్పడి 'పీఎంఈజీపీ' పథకం కింద 35 నుండి 40 శాతం ప్రభుత్వ రాయితీతో డ్రోన్లను కొనుగోలు చేసి ఉపాధి పొందవచ్చని, తద్వారా గ్రామాల్లో రైతులకు తక్కువ ధరకే సేవలు అందుబాటులోకి వస్తాయని సూచించారు. నేల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని, విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం దెబ్బతింటుందని వివరించారు. శాస్త్రవేత్తల సూచనల మేరకు మట్టి నమూనా పరీక్షలు చేయించుకుని, సాయిల్ హెల్త్ కార్డుల ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలని కోరారు. అలాగే, నిషేధిత 'గ్లైఫోసెట్' వంటి మందులను వాడకూడదని హెచ్చరించారు. ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, పశువుల పేడ, గోమూత్రం వంటి సహజ వనరులతో సాగు చేయడం వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. పంట మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల ప్రాముఖ్యతను వివరిస్తూ, జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవడానికి కేవలం ఒక్క పంటపైనే ఆధారపడకుండా విభిన్న పంటలు పండించాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే తీసుకోవాలని, రశీదులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. జొన్న కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, గిరిజన సహకార సంస్థ, ఎఫ్.పీ.ఓల ద్వారా కొనుగోళ్లు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నానో డిఏపి వాడకం ద్వారా దిగుబడి పొందుతున్న రైతులను ప్రోత్సహించేందుకు ఈ సందర్భంగా కలెక్టర్ శాలువాతో సన్మానించారు. అంతకుముందు రైతువేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖ స్టాల్ లను, పిఎం సూర్య గర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం సోలార్ విద్యుత్ స్టాల్ ను పరిశీలించి, రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆ తదుపరి రైతు వేదిక సమీపంలోని చేనులో డ్రోన్ ద్వారా పిచికారి చేసే పద్ధతిని స్వయంగా రైతులతో కలిసి కలెక్టర్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, చీఫ్ ఇంజనీర్ చౌహాన్, ఆత్మ చైర్మన్ రాజు యాదవ్, సర్పంచ్ అన్నపూర్ణ, ఉప సర్పంచ్ విజయలక్ష్మి, శాస్త్రవేత్త ప్రవీణ్, ఏవో శివకుమార్, ఎంపీడీవో రమేష్, ఏంఆర్ఓ సుభాష్ చందర్, రైతులు, వ్యవసాయ, విద్యుత్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ సోలార్ గ్రామంగా ఎంపికైన హీరాపూర్ గ్రామాన్ని సందర్శన : ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐ.ఏ.ఎస్



అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఆదిలాబాద్ సర్కిల్ పరిధిలోని ఇంద్రవెల్లి మండలంలో మోడల్ సోలార్ గ్రామంగా ఎంపికైన హీరాపూర్ గ్రామాన్ని గురువారం ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి , ఐ.ఏ.ఎస్ సందర్శించారు . ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ హీరాపూర్ గ్రామంలో సర్వే పూర్తి అయ్యిందని ఎంపికైన గృహాలు , వ్యవసాయ కనెక్షన్లకు పనులు ప్రారంభించాలని రెడ్కో అధికారులను ఆదేశించారు . ఎటువంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకు రావాలని చెప్పారు . సీఎండీ గారి వెంట సి.ఈ జయవంత్ రావు చౌహాన్ , డి.ఈ ఉట్నూర్ రాం సుబ్బా రెడ్డి , ఏ.డీఈ రోహి దాస్, తదితరులు పాల్గొన్నారు .


# జాబ్ మేళా ద్వారా 123 మందికి ఉద్యోగ అవకాశాలు - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లా యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా నిర్వహించిన 'జాబ్ మేళా - 2026' విజయవంతమైందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా క్రీడలు, యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో, టాస్క్, డీట్ సంస్థల సహకారంతో నిన్న (మే 6) నిర్వహించిన భారీ ఉపాధి మేళాను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేళాకు అభ్యర్థుల నుండి అనూహ్య స్పందన లభించిందని, మొత్తం 1,203 మంది నిరుద్యోగ యువతీ యువకులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని వివరించారు. వీరిలో 949 మంది అభ్యర్థులు నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకాగా, వివిధ రంగాలకు చెందిన 35 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు అభ్యర్థుల ప్రతిభను పరిశీలించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారని వెల్లడించారు. ముఖ్యంగా ఈ మేళా ద్వారా 123 మంది అభ్యర్థులు తమ నైపుణ్యంతో తక్షణ నియామక పత్రాలను అందుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. మరో 308 మంది అభ్యర్థులను తదుపరి దశల కోసం కంపెనీలు షార్ట్ లిస్ట్ చేశాయని, నిరుద్యోగ యువత ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకుని వృత్తిపరంగా స్థిరపడాలని, ఎంపికైన వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు.

# జిల్లాలో వేగంగా సాగుతున్న డిజిటల్ జనగణన ప్రక్రియ:జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లాలో డిజిటల్ జనగణన-2027 ప్రక్రియ పకడ్బందీగా సాగుతోందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వెల్లడించారు. గురువారం హైదరాబాద్ నుండి డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి జనగణన - 2027 విధివిధానాలు, సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి ఆయన జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా నివేదికను వివరిస్తూ, జిల్లాలో ఇప్పటివరకు 93.844 శాతం స్వయం గణన పూర్తయిందని,ఇప్పటి వరకు 12897 విజయవంతంగా ముగిశాయని వివరించారు. జనగణన విధుల్లో పాల్గొనే సిబ్బంది శిక్షణపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 44 శిక్షణా బ్యాచ్‌లు వంద శాతం లక్ష్యాన్ని చేరుకున్నాయని వివరించారు. క్షేత్రస్థాయి నిర్వహణకు కీలకమైన 1551 హౌస్ లిస్టింగ్ బ్లాక్ డీమార్కేషన్ ప్రక్రియను ఆన్‌లైన్ పోర్టల్‌లో వంద శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు అవసరమైన కిట్ల పంపిణీ వేగంగా జరుగుతోందనీ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, సి పి ఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలను కాల్చవద్దు,భూసారాన్ని కాపాడుకుందాం : జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ వ్యవసాయంలో పంట కోతల అనంతరం మిగిలిపోయే పంట అవశేషాలను తగులబెట్టకుండా శాస్త్రీయ పద్ధతుల్లో వినియోగించి భూసారాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా రైతులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భూమి ఆరోగ్యాన్ని సంరక్షించడం ప్రతి రైతు బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లడమే కాకుండా భూమి సారవంతత కూడా క్రమంగా తగ్గిపోతుందని తెలిపారు. మంటలు అదుపుతప్పి సమీపంలోని పంటలు, ఆస్తులు, విద్యుత్ లైన్లకు నష్టం కలిగించే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా చెత్తను కాల్చడం వల్ల కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై వాయు కాలుష్యం పెరుగుతుందని చెప్పారు. ఈ పొగ ప్రభావంతో ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, పశువులు శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమిలోని సేంద్రీయ కర్బనం, నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి కీలక పోషకాలు నశిస్తాయని తెలిపారు. భూమిలో మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోవడంతో నేల చవిటిగా మారి పంట దిగుబడి తగ్గే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. భూసారం తగ్గిపోవడంతో రైతులు రసాయన ఎరువులపై అధికంగా ఆధారపడాల్సి వస్తుందని, ఫలితంగా సాగు ఖర్చులు పెరిగే ప్రమాదం ఉందన్నారు. రైతులు పంట అవశేషాలను తగులబెట్టకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. రోటవేటర్ సహాయంతో పంట అవశేషాలను భూమిలో కలియదున్నడం ద్వారా అవి సేంద్రీయ ఎరువుగా మారి భూమికి మేలు చేస్తాయని తెలిపారు. అలాగే పంట వ్యర్థాలతో కంపోస్ట్, వర్మీ కంపోస్ట్ తయారు చేసి తిరిగి పొలాల్లో వినియోగించుకోవాలని సూచించారు. వరి గడ్డి వంటి అవశేషాలను పశుగ్రాసంగా ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. మల్చింగ్ పద్ధతిలో పంట అవశేషాలను వినియోగించడం ద్వారా భూమిలో తేమ నిల్వ ఉండి నీటి వినియోగం కూడా తగ్గుతుందని చెప్పారు. "పర్యావరణాన్ని కాపాడండి -- రైతు భవిష్యత్తును రక్షించండి" అనే లక్ష్యంతో రైతులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించి అధిక దిగుబడులు, లాభాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

కుబీర్ : అమృత్ తెలంగాణ:ముధోల్ నియోజకవర్గం లో ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి వారి సేవలను అందించేందుకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే గడ్డి గారి విట్టల్ రెడ్డి అన్నారు. గురువారం భైంసా మండలంలోని దేగాం గ్రామంలో కుబీర్ మండలంలోని మాలేగాం గ్రామానికి చెందిన లావణ్య ఇటీవల గత కొంత కాలం నుంచి అనరోగ్యం తో బాధపడుతుండగా వారు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 54 వేల రూపాయల చెక్కును లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి జరుగుతుందని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు, మండల నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, రమణారెడ్డి, ఆనంద్ ,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# భూభారతి' ద్వారా గిరిజన రైతు భూమి సమస్య పరిష్కారం - కలెక్టర్ రాజర్షి షా చొరవ



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాదు జిల్లా కలెక్టర్ రాజర్షిషా క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇందులో భాగంగా, భీంపూర్ మండలం గొల్లఘాట్ గ్రామానికి చెందిన ఆదివాసీ రైతు మడవి గంగారాం గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న భూ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. సర్వే నంబర్ 74/1/3 లో గల 9.00 ఎకరాల సాగు భూమి గతంలో 'నిషేధిత జాబితా' (ఇనాం భూమి)లో ఉండటంతో పట్టా పొందడానికి వీలు లేకుండా పోయింది. రైతు గంగారాం సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి 'భూభారతి' చట్టం ద్వారా సమస్యను పరిష్కరించాలని భీంపూర్ తహసీల్దార్ బానోత్ రమేష్‌ను ఆదేశించారు. కలెక్టర్ గారి ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి, నిబంధనల ప్రకారం ఆ భూమిని రైతు పేరిట నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకాన్ని అందజేశారు. దశాబ్దాల కల సాకారమవడంతో రైతు గంగారాం ఆనందం వ్యక్తం చేస్తూ, తనకు అండగా నిలిచిన జిల్లా కలెక్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి ఆయనకు, రెవెన్యూ యంత్రాంగానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెద్దల ఆశీస్సులు తీసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



మాజీ ఎంపీ సోయం బాబురావు కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి కలిసిన నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా పలువురు రాజకీయ ప్రముఖులను వారి నివాసాల్లో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సోయాం బాపూరావు, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్ర సుజాత, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డిలను కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా నాయకులు కూడా బోరంచు శ్రీకాంత్ రెడ్డిని శాలువాతో సన్మానించి, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. రైతుల అభివృద్ధి, మార్కెట్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటాం : బోరంచు శ్రీకాంత్ రెడ్డి

### మార్కెట్ యార్డును సందర్శించి పరిస్థితిని సమీక్షించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్, చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ పక్కన మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం



తడిసిన ధాన్యాన్ని పరిశీలించడానికి వస్తున్న ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ : ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు అమ్మకానికి తీసుకువచ్చిన మొక్కజొన్న, జొన్న ధాన్యాలు గురువారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి తడిసి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొంతమంది రైతులకు చెందిన ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకుపోయిన ఘటన చోటుచేసుకుంది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హుటాహుటిన మార్కెట్ యార్డుకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడటానికి కృషి చేస్తున్నామని అన్నారు.రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ అధికారులు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# అమాయకులను అడ్డగోలుగా దోచుకుంటున్న- దొంగ బాబా

## అమాయక ప్రజలను ఇప్పటికైనా దొంగ బాబా బరి నుండి రక్షించండి

## దొంగ బాబా సంపాదన నెలలో లక్షల్లో

## కంప్యూటర్ కాలంలో మూడో నమ్మకాలను గుడ్డిగా నమ్ముతున్న ఎడ్డీ జనాలు



అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్న దొంగ బాబా పెందూర్ గంగారం, నిమ్మకాయల తో దించుతూ మీపై చేతబడి ఉందంటూ అడ్డగాలుగా డబ్బులు దోసుకుంటున్న దృశ్యం



తన దొంగ విద్యలతో అమాయకులను మోసం చేస్తున్న దొంగ బాబా దృశ్యం

అదిలాబాద్ జిల్లా నేరేడిగొండ మే 7 అమృత్ తెలంగాణ నేరేడిగొండ మండలం లింగట్ల గ్రామ పంచాయతీ పరిధిలోగల చింతాగూడా గ్రామంలో దొంగ బాబా పెందూర్ గంగారం అమాయక ప్రజలను మోసం చేస్తూ అడ్డగోలుగా డబ్బులను వారి వద్ద నుంచి వసూలు చేయడం జరుగుతుంది వివరాల్లోకి వెళ్తే గత కరోనా మహమ్మారి విజృంభన తర్వాత ఈ దొంగ బాబా ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోయాయి అమాయకులే కాకుండా అన్ని తెలిసిన వారు కూడా ఈ బాబా మాయలో పడి అడ్డగోలుగా డబ్బులు ఖర్చు చేస్తున్నారు ఏ చిన్న అనారోగ్యం పాలైన ఈ బాబా వద్దకు వెళ్లి మా యొక్క సమస్యను తీర్చాలంటూ మొర పెట్టుకుంటున్నారు ఇదే అదునుగా భావించి దొంగ బాబా మీకు చేతబడి మీ పక్కింటి వారు పలానివారు చేశారంటూ వారి యొక్క పేర్లను అనారోగ్యం పాలైన వారి చేతనే చెప్పించడం చూస్తే విచిత్రం గ్రామాల్లో మూడో నమ్మకాలను పెంచి పోషిస్తూ గొడవలకు కారణం అవుతున్న ఇటువంటి దొంగ బాబాలు అడ్డగోలుగా అమాయకుల వద్ద మాయ మాటలు చెప్తూ నీ పైన చేతబడి ఉంది పలానివారు పక్కింటి వారే చేతబడి చేశారంటూ అది తగ్గిపోవాలంటే కర్రె కోడితో దించాలంటూ ఒక్కరి వద్ద 37000 రూపాయల చొప్పున ప్రతి ఆదివారం గురువారం అమావాస్య పున్నం రోజు దాదాపు 50 వేల రూపాయల చొప్పున దండుకుంటున్న దొంగ బాబా అదే విధంగా ఇల్లు కట్టు బంధం చేస్తే 25000 తీసుకోవడంతోపాటు ఐదు వారాలు క్రమం తప్పకుండా ఆదివారం గురువారం అమావాస్య పున్నమి రోజు తప్పకుండా రావాలంటూ వారిని తన ఆధీనంలో ఉంచుకోవడం వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ బాబా చెప్పింది నిజమే నేమో అని నమ్మిస్తూ అమాయక ప్రజల డబ్బులను దోసుకుంటున్న ఇటువంటి దొంగ బాబాలను జిల్లా పోలీసు యంత్రాంగం వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని దొంగ బాబా వద్ద మోసపోయిన అమాయక ప్రజలు కోరుతున్నారు

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి : పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కలెక్టర్ సత్య ప్రసాద్





జగిత్యాల అమృత్ తెలంగాణ మే 07: ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి – పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి -- పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కలెక్టర్ బి. సత్యప్రసాద్ లు అన్నారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర గురువారం జగిత్యాల జిల్లాలోపర్యటించారు. 2025–26 యాసంగి (రబీ) సీజన్‌కు సంబంధించి జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు మరియు రైస్ మిల్లులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లాలోని పూడూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్, రైతులతో నేరుగా మాట్లాడారు. ధాన్యం సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తూకంలో తేడాలు లేకుండా చూడాలని మరియు రైతులకు కనీస మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోళ్లు వేగవంతం అయ్యేలా మరియు రైతులకు అన్ని రకాల అవగాహనాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో జాప్యం జరగకుండా ఉండేందుకు మిల్ ట్యాగింగ్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలోని నూకపెల్లి గుణ గంగన్ రైస్ మిల్లును సందర్శించి, అక్కడ ధాన్యం నిల్వ సామర్థ్యం మరియు మిల్లింగ్ ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా 'కస్టమ్ మిల్లింగ్ రైస్' అప్పగించాలని మిల్లర్లకు సూచించారు.జిల్లా యంత్రాంగం మరియు పౌర సరఫరాల అధికారులు సమన్వయంతో పనిచేసి, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా తేమ శాతం విషయంలో రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యం: బోరంచు శ్రీకాంత్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మావల: మావల మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశానికి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి గ్రామ సమస్యను గుర్తించి ప్రణాళికాబద్ధంగా పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు, మహిళలు, యువతకు ఉపయోగపడే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.కారిక్రమలో డ్రోన్ అండ్ పీఎం కుసుమ. అభివృద్ధి పనుల్లో పారదర్శకతతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మండల అభివృద్ధికి ప్రతి శాఖ సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడ్ శ్రీధర్ ,మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్,బట్టి సవర్గామ్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,ఉద్యుత్ శాఖ ఏఈ జనార్దన్ రెడ్డికొరమండల్ రామ్మోహన్,ఎజీల్ విశ్వమిత్ర , రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నందన్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



నందన్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ కున హేమలత

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మే 7 అమృత్ తెలంగాణ నర్సాపూర్ మండలంలోని నందన్ లో సర్పంచ్ కూన హేమలత, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో కుంటాల పిఎస్ఎస్ చైర్మన్ సట్ల గజ్జారం, కుంటాల, డైరెక్టర్ నార్వడి రాందాస్ సీఈవో మహేష్, ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# మనం ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాలు కాపాడుతుందీ : నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి




రక్తదాతను అభినందిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి


నిర్మల్ జిల్లా మే 7 అమృత్ తెలంగాణ ఇంటర్నేషనల్ నర్సెస్ డే సందర్భంగా నిర్మల్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపును మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.రక్త దానం వల్ల జరిగే నష్టమేమి ఉండదని, మన శరీరంలో కావలసినంత రక్తాన్ని తయారుచేసుకునే శక్తి రక్తకనాలకు ఉ ంటుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్నా రోడ్డు ప్రమాదాల్లో సమయానికి అవసరమైన రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్న వారు ఉన్నారని మనం చేసిన రక్త దానం అలాంటి వారికి ఉ పయోగపడి వారి ప్రాణాలను కాపాడిన వారివైతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రక్తదానంపై అవగాహన కల్పిస్తూ, రక్తదానం వల్ల ఎటువంటి హాని ఉండదని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కత్తి నరేందర్ మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులను పరిశీలించిన మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ డి శ్రీనివాస్ గౌడ్



మెట్ పల్లి అమృత్ తెలంగాణ మే 07: మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ డి శ్రీనివాస్ గౌడ్ గురువారం డంపింగ్ యార్డ్, కంపోస్టు యార్డ్, ఎఫ్ఎస్టీపీ మరియు పారిశుధ్య పనులను పరిశీలించారు. వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేయాలని, రోడ్లపై చెత్త లేకుండా చూడాలని, ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి ఆటోలకు అందించాలని, రోడ్లు లేదా మురికి కాలువల్లో చెత్త వేసి అపరిశుభ్రం చేయరాదని ఆయన సూచించారు. చికెన్, మటన్, ఫిష్ షాపుల యజమానులు వ్యర్థ పదార్థాలను రోడ్లపై వేస్తే కుక్కలు తిని ప్రజలకు హాని కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

# కొండగట్టు పెద్ద జయంతి వేడుకలకు పటిష్ట ఏర్పాటు : అదనపు ఎస్పీ చేతన్ నితిన్



జగిత్యాల అమృత్ తెలంగాణ మే 07: కొండగట్టులో పెద్ద జయంతి వేడుకలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు: అదనపు ఎస్పీ చేతన్ నితిన్ కొండగట్టులో పెద్ద జయంతి వేడుకలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు: అదనపు ఎస్పీ చేతన్ నితిన్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో ఈ నెల 10 నుండి 13 వరకు నిర్వహించనున్న హనుమాన్ పెద్ద జయంతి మహోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ సంబంధిత అధికారులను,ఆదేశించారు.జయంతి వేడుకల సందర్భంగా వేలాదిగా భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాలు, క్యూలైన్లు, మాలవిరమణ ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలు, వాహనాల రాకపోకలు జరిగే మార్గాలు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు.అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని పేర్కొన్నారు. ఎలాంటి నేరాలకు తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ భద్రతా ఏర్పాట్ల పరిశీలనలో అదనపు ఎస్పీతో పాటు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సీఐలు రవి, సుధకర్,కరుణాకర్, ఎస్. ఐ నరేష్ పాల్గొన్నారు.

# కుబీర్ లో కంపు కొడుతున్న మురికి కాలువలు కథనానికి స్పందన

## అమృత్ తెలంగాణ దినపత్రిక కథనానికి స్పందించిన అధికారులు



**పారిశుద్ధ్య కార్మికుల పనిని గమనిస్తున్న డాక్టర్ సాప పండరి, పంచాయతీ సెక్రెటరీ జాదవ్ మాధవ్**

నిర్మల్ జిల్లా కుబీర్ మే 7 అమృత్ తెలంగాణ కుబీర్ మేజర్ గ్రామపంచాయతీలో మురికి కాలువలతో కంపు కొడుతూ ఉంటే, ఒక ప్రక్కన నీరు లేక ప్రజలు అలమటిస్తుంటే, మరో ప్రక్కన మిషన్ భగీరథ నీరు మురికి కలువలలోకి వృధాగా వెళ్లడం చూసిన, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ డాక్టర్ సాప పండరి ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డికి, పంచాయతీ సెక్రటరీ జాదవ్ మాధవకు ఎక్కడికక్కడ పేరుకుపోయిన మురికి కాలువల వల్ల, దోమల బెడద వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని, ఇలాగే మురికి కాలువలు ఉన్నట్టయితే, వరద నీరు ఇండ్లలోకి, రోడ్లపైకి వస్తుందని తక్షణమే వర్షాకాలం ప్రారంభం కంటే ముందే చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించగా, స్పందించిన అధికారులు ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ జాదవ్ మాధవ్, కుబీర్ ప్రథమ పౌరుడు కందూర్ సాయినాథ్, ఆలోచించి కొద్ది రోజులు సమయం కావాలని, గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల కొరత ఉందని తెలియజేసి, నిజామాబాద్ జిల్లాకు చెందిన బోధన్, నవీపేట్ నుండి సుమారు 20 మంది పారిశుద్ధ్య కార్మికులను తీసుకువచ్చి, గత వారం రోజులుగా కుబీర్ లోని పెద్దపెద్ద కాలువలు సైతం లోతుగా తీయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాక గ్రామంలోని పూడికతీత పనులు పూర్తి కావాలంటే సుమారు నెలరోజులు పడుతుందని, కాంట్రాక్టు పద్ధతి పైన వీరిని తీసుకువచ్చామని గ్రామపంచాయతీ సెక్రటరీ తెలియజేశారు. ఈ రోజు గ్రామంలో పలు వీధులలో పారిశుద్ధ్య కార్మికులు మురికి కాలువలను శుభ్రం చేస్తున్నటువంటి తీరును గమనించిన డాక్టర్ సామాజిక సేవకుడు డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ కొద్ది రోజులు సమయం తీసుకున్నప్పటికీ, చాలా చక్కని నిర్ణయం తీసుకున్నారని, వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా, బురద నీరు నేరుగా మురికి కాలువలో నుండి వాగులోకి వెళ్లేటట్టు ముందస్తు చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయమని స్పందించిన అధికారుల కు ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి కుబీర్ మండల చైర్మన్ శవాయి ముత్యం, గ్రామస్తులు పలువులు పాల్గొన్నారు



అమృత్ తెలంగాణ

2026-03-23

https://www.amruthtelangana.com/

సోమవారం.23.03.2026

**కుబీర్ లో కంపు కొడుతున్న మురికి కాల్వలు**

దోమలు విజృంభిస్తున్నాడంతో వ్యాధుల బారిన పడుతున్న గ్రామస్తులు..........

మిషన్ భగీరథ నీరు వృధాగా మురికి కాలువలలోకి............

ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సఫా పండరి,......

పింక్ కలర్ సర్కిల్లో మిషన్ భగీరథ నీళ్లు వృధాగా మురికి కాలువలోకి ప్రవహిస్తున్న దృశ్యం

చెత్తా తో పేరుకుపోయిన మురికి కాలువలో మిషన్ భగీరథ మంచినీటి పైపులు

నిర్మల్ జిల్లా కుబీర్ మార్చ్ 22 అమృత్ తెలంగాణ కుబీర్ గ్రామంలోని పలు విధులలో మురికి కాలువలు చెత్త చెదరంతో పాటు ప్లాస్టిక్ కవర్లతో, బాటిల్స్ పేరుకుపోయి,మురికి నీరు ప్రవహించకుండ ఉండిపోవడంతో రాత్రింబగళ్లు దోమలతో గ్రామస్థులు తీవ్ర అవస్థలు, ఎదుర్కొంటున్నారు అశు భ్రతతో ఒకపక్క మురికి వాసన తో పాటు దోమలు విజృంభిస్తుండడంతో నరకం అనుభవిస్తున్నామని మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ వ్యాధుల బారిన పడుతు న్నామని ,తక్షణమే మురికి కాలువలను శుభ్రపరచగలరని,అదే విధంగా మిషన్ భగీరథ నీరు గ్రామంలోని వలు వీధులలో వృధాగా మురికి కాలువలలో ప్రవహిస్తున్నాయని,వాటిపై సరైన చర్యలు

ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సఫా పండరి

తీసుకోవాలని సంబంధిత అధికారి ఎంపీడీవో గంగసాగర్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సపా పండరి, ఆయన వెంట గ్రామస్తులు షేక్ ఫయాజ్ షేక్ వజీత్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

**అమత్ తెలంగాణ శీర్షిక ప్రకటనకు స్పందన**

# నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం కేటాయిస్తున్న అధికారులు

## ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలనీ డిమాండ్



పెద్దపల్లి అమృత్ తెలంగాణ మే 07: రైస్ మిల్లులో 'ఫోర్జరీ' భాగోతం అధికారుల అండతోనే ధాన్యం కేటాయింపులు రైస్ మిల్లులో 'ఫోర్జరీ' భాగోతం అధికారుల అండతోనే ధాన్యం కేటాయింపులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలి–మిల్లు భాగస్వామి ఎల్లెంకి సుధాకర్ పెద్దపల్లి మండలం పెద్దబొంకూరులోని సాయి గణేష్ ఇండస్ట్రీస్‌లో నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం కేటాయిస్తున్న అధికారులపై ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆ మిల్లు భాగస్వామి ఎల్లెంకి సుధాకర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం ఆయన పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎల్లెంకి సుధాకర్ మాట్లాడుతూ తమ మిల్లులో నెలకొన్న వివాదాల గురించి అధికారులకు ముందే వివరించినప్పటికీ,పట్టించుకోకుండా ధాన్యం కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.మిల్లులో మొత్తం తొమ్మిది మంది భాగస్వాములు ఉండగా,గత కొంతకాలంగా ఆర్థిక,వ్యాపార లావాదేవీలపై వివాదాలు నడుస్తున్నాయని పేర్కొన్నారు.మేనేజింగ్ పార్టనర్లుగా ఉన్న ఎల్లెంకి రవీందర్,ఎల్లెంకి మధుకర్ మరణించిన నేపథ్యంలో మిల్లుకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను నిలిపివేయడం జరిగిందని తెలిపారు.అయితే మరో భాగస్వామి ఎల్లెంకి దివాకర్ ఫోర్జరీ సంతకాలు,నకిలీ పత్రాలు సృష్టించి అధికారులను,మిగతా భాగస్వాములను మోసం చేస్తూ మిల్లును నిర్వహిస్తున్నారని ఆరోపించారు.గత ఐదేళ్లుగా భాగస్వామ్య ఒప్పందాలను ఉల్లంఘిస్తూ లాభాల్లో వాటా ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇండియన్ పార్టనర్‌షిప్ చట్టం ప్రకారం భాగస్వాములందరి అంగీకారం లేకుండా ఎలాంటి ధాన్యం కేటాయింపు ఒప్పందాలు జరగకూడదని,కానీ పౌర సరఫరాల శాఖ అధికారులు దివాకర్‌తో కుమ్మక్కైనిబంధనలు ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు.ఈ యాసంగి సీజన్‌లో కూడా మిల్లుకు ధాన్యం ఇవ్వవద్దని ఏప్రిల్ నెలాఖరులో జిల్లా కలెక్టర్‌కు,సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని,మళ్ళీ అదే మిల్లుకు ధాన్యం కేటాయించడం శోచనీయమని అన్నారు. తమకు తెలియకుండా కేటాయించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్ముకుని ప్రభుత్వానికి సీఎంఆర్ ఎగవేస్తే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు.సాధారణంగా మిల్లర్లు ఎగవేతకు పాల్పడితే భాగస్వాములందరిపై క్రిమినల్ కేసులు పెడతారని,ఇవన్నీ తెలిసి కూడా అధికారులు అక్రమంగా ధాన్యం కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి,బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సుధాకర్ కోరారు.

# కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ పై బండి సంజయ్ అనుచరుల దాడి!



కరీంనగర్ అమృత్ తెలంగాణ మే 07: కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీద బండి సంజయ్ అనుచరుల దాడి కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటున్నాడు టెస్టుకు రావాలి అంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు బండి సంజయ్ తంబాకులో డ్రగ్స్ తీసుకుంటున్నాడు టెస్టుకు రావాలి అంటూ కౌంటర్ ఇచ్చిన పాడి కౌశిక్ రెడ్డికౌశిక్ రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో దాడికి తెగబడ్డ బండి సంజయ్ అనుచరులు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఉన్నాడనే సమాచారంతో దాడికారు అద్దాలు పగలగొట్టి, క్యాంపు కార్యాలయంలో విధ్వంసం చేశారు.

# కెతికా అందం కెవ్వు కేక



కెతికా శర్మ.. పరిచయం అక్కర్లేని అందాల అపరంజి. ఎప్పుడూ మత్తెక్కించే ఫోటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకునే ఈ కుర్రది ఎంతో మంది కుర్రాళ్లకు నిద్రలేని రాత్రులను మిగిలిస్తోంది. రొమాంటిక్ సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయింది కెతికా శర్మ. ప్రముఖ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తన కుమారుడు హీరోగా పెట్టి చేసిన ఆ సినిమా అట్టర్ ఫ్లాప్ అయింది. ఆ తర్వాత వైష్ణవ్ తేజ్ తో రంగరంగ వైభవంగా సినిమా చేసింది ఈ బ్యూటీ. ఆ సినిమా కూడా డిజాస్టర్ గా మిగిలిపోయింది. ఈ సినిమాలు ప్రేక్షకులను మెప్పించలేకపోయినా.. కెతికా శర్మ మాత్రం తన అందంతో కుర్రకారును మెప్పిస్తూనే ఉంది. మోడల్ గా ఉన్నప్పుడే ఒక రేంజ్ లో క్రేజ్ సంపాదించుకుంది కెతికా. సినిమాలతో ప్రేక్షకులకు పరిచయం కావడంతో తన అందాల ప్రదర్శన డోసును అమాంతం పెంచేసింది. సినిమాల గెలుపు ఓటములతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో ఈ బ్యూటీ తన అందచందాలను ఆరబోస్తూనే ఉంది. తాజాగా వెల్వెట్ టాప్ వేసుకున్న ఫోటోలను ఈ కుర్రది తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ లో పోస్టు చేసింది. అందులో ఈ బ్యూటీ చాలా ఘాటుగా కనిపిస్తోంది. తన ఎద ఎత్తులను లోతులను కొలుచుకోండి అన్నట్లుగా ఫోజులు ఇచ్చింది. రెండు చేతులు పైకెత్తి ఎద సంపదను ఆసాంతం చూపిస్తోంది. రెండు చేతుల పక్క నుండి కైపుగా చూస్తూ కుర్రాళ్ల మతి పోగొడుతోంది. సినిమాలతో ఎలాగూ గుర్తింపు రాకపోవడంతో ఇక సోషల్ మీడియానే తన వేదికగా మార్చుకుంది ఈ రొమాంటిక్ బ్యూటీ. తాను ఎలాంటి సినిమాలకైనా రెడీ అన్నట్లుగా ఉంటున్నాయి తన పిక్స్. కేతిక శర్మ మొత్తానికి గ్లామర్ తో మాత్రం కేక పుట్టిస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడు అదీ ఇదీ అని కాకుండా అన్ని ఫిల్మ్ ఇండస్ట్రీలతోనూ టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమాల్లో నటించేందుకు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అలాగే ఈ అమ్మడికి తమిళ ఇండస్ట్రీ నుండి కూడా కొన్ని ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. వీలైతే హిందీ సినిమాల్లోనూ నటించి అక్కడ కూడా జెండా పాతేందుకు సిద్ధంగా ఉంది కేతిక శర్మ.

# అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!



ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది. గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది. మరో సినిమాను ఓకే చేసిన ప్రభాస్ జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్‌మెంట్‌లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్‌మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది. అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్‌మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది. దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్‌గా, హెల్తీగా ఉండాలని డిసైడ్ అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొడ్డు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.

# హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!

సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు. సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా. అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృద్ధా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం. కానీ.. అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది






ఈశాన్యామహేశ్వరి హాట్ ఇన్ బ్లూ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com